




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 134 శనివారం 17-05-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## హైదరాబాద్‌లో డేటా సిటీ

- భవిష్యత్తులో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్
- పెరిగే విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళిక ఉండాలి
- పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఫ్లోటింగ్ ప్లాంట్లు, ఔటర్ రింగ్ రోడ్డు, ఫుట్‌పాత్‌లు,
- నాలాలపై సౌర విద్యుదుత్పత్తికి అవకాశాలను పరిశీలించండి
- ఫ్యూచర్ సిటీలో స్తంభాలు, లైన్లు, టవర్లు బయటకు కనిపించొద్దు
- జీహెచ్‌ఎంసీ పరిధిలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయండి
- విద్యుత్తు శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మే 16:** హైదరాబాద్‌లో డేటా సిటీ ఏర్పాటు చేయనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ దేశంలో అందరి దృష్టినీ ఆకర్షిస్తోందని, భవిష్యత్తులో డేటా సెంటర్ల హబ్‌గా మారబోతోందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో రాబోయే మూడేళ్లలో విద్యుత్తు డిమాండ్ భారీగా పెరగనుందని, భవిష్యత్తు అవసరాలను ముందస్తుగా అంచనా వేసి, అందుకు అనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని అధికారులకు నిర్దేశించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి శుక్రవారం ఆయన విద్యుత్తు శాఖపై సమీక్ష చేశారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్తు డిమాండ్ చేరుకుందని, 2025-26లో 18,138 మెగావాట్లకుబీ 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు డిమాండ్ పెరుగుతుందని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. "గతంలో ఎన్నడూ లేనంతగా విద్యుత్తు డిమాండ్ పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే 9.8 శాతం పెరిగింది. ఇది గొప్ప విజయం. అయినా, ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించి ప్రభుత్వం ఆదర్శంగా నిలిచింది. భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలి. విద్యుదుత్పత్తిని పెంచుకోవాలి. ప్రధానంగా, క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు కేంద్రాలపై దృష్టిసారించాలి. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులు, రాబోయే రోజుల్లో తెలంగాణలో జరగబోయే పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు ప్రణాళిక ఉండాలి" అని నిర్దేశించారు. పరిశ్రమలతోపాటు గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, సాగునీటి ప్రాజెక్టులు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ (మెట్రో, ఎలక్ట్రిక్ వాహనాలు)ను దృష్టిలో ఉంచుకొని పునరుత్పాదక విద్యుత్తుపై దృష్టి సారించాలన్నారు. జలాశయాల్లో తేలియాడే సౌర విద్యుత్తు కేంద్రాల ఏర్పాటుకు ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ అమలుపై దృష్టి సారించాలని సూచించారు. విద్యుదుత్పత్తిలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలని సూచించారు. ఔటర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లకు కావాల్సిన విద్యుత్తు అవసరాలపై హెచ్‌ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని విద్యుత్తు అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా సబ్ స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని, లైన్ల ఆధునీకరణపై దృష్టి సారించాలని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్తు స్తంభాలు, టవర్లు, లైన్లు బయటకు కనిపించరాదని, పూర్తిగా భూగర్భంలోనే లైన్లు వేయాలని సూచించారు. హైటెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని చెప్పారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రయోగాత్మకంగా స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని, సచివాలయం, నెక్లెస్ రోడ్డు, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో ముందుగా వీటిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. 160 కిలో మీటర్ల ఔటర్ పొడవునా సోలార్ విద్యుదుత్పత్తికి వీలుగా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేయడానికి ప్రణాళిక ఉండాలని, జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఫుట్‌పాత్‌లు, నాలాలపైనా సౌర విద్యుదుత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

### హజ్ యాత్రను ప్రారంభించిన సీఎం

హైదరాబాద్ నుంచి మక్కాకు బయలుదేరిన హజ్ యాత్ర ప్రయాణికుల బస్సును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. నాంపల్లి హజ్ హౌస్ నుంచి శుక్రవారం సాయంత్రం ఈ బస్సు విమానాశ్రయానికి బయలుదేరింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ, అనిల్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## ఇండీ కూటమికి భవిష్యత్ లేదు!

### బీజేపీకి దృఢమైన యంత్రాంగం ఉంది: పి.చిదంబరం



**న్యూఢిల్లీ, మే 16:** ప్రతిపక్ష 'ఇండీ కూటమి' భవిష్యత్ ఏమంత ఉజ్వలంగా లేదని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. పైగా బీజేపీకి శక్తిమంతమైన యంత్రాంగం ఉందని, అది ఆషామాషీ రాజకీయ పార్టీ కాదని.. అన్ని వైపుల నుంచీ దానిని ఎదుర్కోవలసి ఉంటుందని తెలిపారు. త్వరలో జరిగే బిహార్, బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ సమాయత్తమవుతున్న నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్‌తో కలిసి మృత్యుంజయ్‌సింగ్ యాదవ్ రాసిన 'కంటెస్టింగ్ డెమోక్రాటిక్ డెఫిసిట్' అనే పుస్తకాన్ని చిదంబరం గురువారం ఢిల్లీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'ఇండీ కూటమి ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉందని మృత్యుంజయ్‌సింగ్ చెబుతున్నా.. నాకైతే అలా అనిపించడం లేదు. దాని భవిష్యత్ ఉజ్వలంగా లేదు. బహుశా సల్మాన్ దీనికి జవాబు చెప్పగలరు. ఎందుకంటే కూటమి చర్చల బృందంలో ఆయన కూడా భాగస్వామి. నిజంగా కూటమి ఐకమత్యంతో ఉంటే నేనెంతగానో సంతోషిస్తా. కానీ అది చాలా బలహీనంగా ఉంది. అయితే దానిని ఒక్కటిగా కూర్చవచ్చు. ఇంకా సమయం ఉంది' అని చెప్పారు. అయితే కాంగ్రెస్, ఇతర పార్టీలు బీజేపీని ఆషామాషీగా తీసుకోకూడదన్నారు. 'బీజేపీ అంత సంఘటితమైన, బలోపేతమైన పార్టీ లేదు. ప్రతి విభాగంలో పటిష్ఠంగా ఉంది. అది సాధారణ పార్టీ కాదు' అని హెచ్చరించారు. చిదంబరం వ్యాఖ్యలపై బీజేపీ నేతలు హర్షం వ్యక్తంచేశారు. ఆయన వంటి రాహుల్‌గాంధీ సన్నిహితులకు కూడా కాంగ్రెసకు భవితవ్యం లేదని తెలుసంటూ ఆ పార్టీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ 'ఎక్స్'లో వ్యగ్యాంస్త్రాలు సంధించారు.

## తడిసిన ధాన్యాన్నీ కొంటాం... రైతులకు అండగా ఉంటాం

### తుమ్మల, పొన్నం, కోమటిరెడ్డి

**హైదరాబాద్, మే 16:** రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నందున తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యాన్ని కూడా కనీస మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోలు పురోగతిపై శుక్రవారం ఆయన సచివాలయం నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డీఎస్ చౌహాన్, డైరెక్టర్ ప్రసాద్‌తో పాటు మార్కెటింగ్, వ్యవసాయ శాఖాధికారులు పాల్గొన్నారు. యాసంగి సీజన్‌లో ఇప్పటి వరకు 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.

## సురేఖ తెగించి కమీషన్ మంత్రుల పేర్లు చెప్పాలి

**మంత్రి ఆరోపణలపై దర్యాప్తు చేయించగలరా? రాహుల్, రేవంత్ రెడ్డిలను ప్రశ్నించిన కేటీఆర్**



**హైదరాబాద్, మే 16:** రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ తెగించి.. కమీషన్లు తీసుకుంటున్న మంత్రుల పేర్లను బయట పెట్టాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. మంత్రుల దగ్గర ఏ ఫైల్ కదలాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందేనని మంత్రి కొండా సురేఖ ఎట్టకేలకు నిజం చెప్పారని పేర్కొన్నారు. సురేఖ వ్యాఖ్యలపై శుక్రవారం ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ.. కమీషన్ సర్కారు నడిపిస్తోందని వ్యాఖ్యానించారు. దురదృష్టవశాత్తు ఇది బహిరంగ రహస్యమై పోయిందన్నారు. సొంత పార్టీ మంత్రి చేసిన అవినీతి ఆరోపణలపై సీఎం ఎ.రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దర్యాప్తు చేయించగలరా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ కమీషన్ వ్యాపారాన్ని ఎత్తి చూపుతూ సచివాలయం ముందే కాంట్రాక్టర్లు ధర్నాకు దిగడం కాంగ్రెస్ సర్కారు అవినీతి బాగోతాన్ని బట్టబయలు చేస్తుందన్నారు.

## తుర్కియే ఉత్పత్తులు వద్దు!

**యాపిల్ల దిగుమతిని నిలిపేసిన ఆజాద్‌పూర్ మండి.. ఆభరణాలు కొనబోమన్న లఖ్‌నవూ నగల వ్యాపారులు**

**దేశమంతా 'బ్యాన్ తుర్కియే' నినాదం**



**న్యూఢిల్లీ, మే 16:** తుర్కియే ఉత్పత్తులు, సేవలను దేశంలో బహిష్కరించాలంటూ సామాజిక మాధ్యమాల్లో మొదలైన నిరసన సెగ తీవ్రమవుతోంది. 'బ్యాన్ తుర్కియే' నినాదం దేశం మొత్తం పాకుతోంది. శత్రు దేశం పాకిస్థాన్‌కు వత్తాసు పలికినందుకు పర్యాటక, వాణిజ్య రంగాల్లో తుర్కియేపై పెద్ద దెబ్బే పడేలా కనిపిస్తోంది. వారం రోజులుగా ఆ దేశానికి భారీగా బుకింగ్‌లు పడిపోగా.. ప్రయాణాలు రద్దు చేసుకున్న వారి సంఖ్య గణనీయంగానే ఉంది. ఇప్పటికే తుర్కియే యాపిల్లను పుణే మార్కెట్.. అభరణాలను రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జ్యువెలర్స్ అసోసియేషన్ బహిష్కరిస్తున్నట్లు ప్రకటించాయి. తాజాగా ఆసియాలోనే అతిపెద్ద పండ్లు, కూరగాయల మార్కెట్ అయిన ఢిల్లీలోని ఆజాద్‌పూర్ మండి.. తుర్కియే నుంచి యాపిళ్లు, ఇతర ఉత్పత్తుల దిగుమతులను నిలిపేస్తున్నట్లు తెలిపింది. రాజస్థాన్‌లోని అల్వార్ పండ్ల మార్కెట్ యూనియన్ కూడా తుర్కియే యాపిళ్లను కొనుగోళ్లు చేయబోమంటూ ప్రకటించింది. రాజస్థాన్‌కు రోజూ తుర్కియే నుంచి 15 టన్నులకు పైగానే యాపిళ్లు వచ్చేవని.. ఇకపై దిగుమతులు పూర్తిగా నిలిపేస్తున్నామని ఆ యూనియన్ వెల్లడించింది. ఇటు తుర్కియే అభరణాలను దిగుమతి చేసుకోబోమంటూ లఖ్‌నవూ నగల వ్యాపారులు ప్రకటించారు. 'ఇకపై టర్కిష్ నగలను కొనకూడదని మేం నిర్ణయం తీసుకున్నాం' అంటూ చౌక్ సరఫా అసోసియేషన్ తెలిపింది. తుర్కియేతో పాటు పాక్‌కు మద్దతుగా ఉన్న అజర్‌బైజాన్‌లతో అన్ని వ్యాపార లావాదేవీలను నిలిపేయాలని నగల పరిశ్రమను భారత రత్నాభరణాల దేశీయ మండలి (జీజేసీ) కూడా కోరింది. అలాగే ఆ రెండు దేశాలతో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలను నిలిపేయాలని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆలిండియా ట్రేడర్స్ (సీఏఐటీ) నిర్ణయించింది. ఇరు దేశాలతో ఇకపై ఎలాంటి వ్యాపారం జరగదని స్పష్టం చేసింది. ఈ విషయమై కేంద్రాన్ని కూడా కోరనున్నట్లు వెల్లడించింది. 24 రాష్ట్రాలకు చెందిన ట్రేడ్ నేతలంతా భేటీయ్యె ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నట్లు వివరించింది.

### మాది తుర్కియే కంపెనీ కాదు: సెలెబీ

విమానాశ్రయాల్లో భద్రతా సేవల అందించే సెలె బీ ఎయిర్‌పోర్టు సర్వీసెస్ ఇండియాపై కేంద్రం వేటు వేయడంతో.. ఇస్తాంబుల్‌లో ఆ కంపెనీ షేర్ ధర 10 శాతానికి పైగా పతనమైంది. ఇటు అదానీ ఎయిర్‌పోర్టు సంస్థ కూడా సెలెబీతో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. ఈ పరిణామాలతో స్పందించిన సెలెబీ యాజమాన్యం.. తమది తుర్కియే కంపెనీ కాదని వివరణ ఇచ్చింది. ఆ దేశా?ధ్యక్షుడు ఎర్డోగాన్ కుటుంబంతో తమ సంస్థకు ఏ సంబంధం లేదని.. యాజమాన్య హక్కులన్నీ సెలెబీయోగ్లు కుటుంబానివేనని స్పష్టంచేసింది. తమ మాతృసంస్థలో 65న్న వాటా కెనడా, యూఎస్, యూకే, సింగపూర్ వంటి పలు దేశాల పెట్టుబడిదారులదేనని వెల్లడించింది.

### భారత వర్సిటీల ఝలక్

పాక్‌కు అండగా నిలిచిన తుర్కియేకు మన యూనివర్సిటీలు కూడా ఝలక్‌లు ఇస్తున్నాయి. తుర్కియేలోని యూనస్ ఎమ్రే ఇన్‌స్టిట్యూట్‌తో విద్యా సంబంధిత అవగాహన ఒప్పందాన్ని తక్షణం రద్దు చేసుకుంటున్నట్లు మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (ఎంఏఎన్‌యూయూ) తాజాగా ప్రకటించింది. తుర్కియేతో ఎంఏఎన్‌యూయూ విద్యా సంబంధాలన్నీ ముగిసినట్లేనని స్పష్టం చేసింది. తుర్కియే, అజర్‌బైజాన్‌లలోని సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేస్తున్నట్లు పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ కూడా ప్రకటించింది. తుర్కియే, అజర్‌బైజాన్‌లోని సంస్థలతో సంబంధాలు తెంచుకున్న భారత తొలి ప్రైవేటు యూనివర్సిటీ ఇదే.. కాగా, ఇప్పటికే జామియా మిలియా ఇస్లామియా కూడా తుర్కియే విద్యాసంస్థలతో ఒప్పందాలను నిలిపేసింది. అంతకుముందు.. జాతీయ భద్రతను పరిగణనలోకి తీసుకొని తుర్కియేలోని ఇనోను వర్సిటీతో కుదుర్చుకున్న విద్యా ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు జేఎన్‌యూ కూడా ప్రకటించింది.

## మంత్రివర్గ విస్తరణకు ముఖ్యమంత్రే అడ్డు

**రేవంత్‌రెడ్డి-భట్టికి మధ్య విభేదాలు.. రాహుల్ వద్ద 'రేవంత్ ఫైలు'.. త్వరలో కీలక నిర్ణయం :ఏలేటి**



హైదరాబాద్, మే 16: మంత్రివర్గ విస్తరణను ముఖ్యమంత్రే అడ్డుకుంటున్నారని బీజేపీ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. సీఎంకు భట్టి విక్రమార్కతో విభేదాలున్నాయని, అందుకే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై భట్టి ఏమీ స్పందించకుండా మౌనంగా ఉన్నారన్నారు. శుక్రవారం తన నివాసంలో మీడియాతో ఏలేటి చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీ విధించి, సంక్షేమ పథకాలు, ఉద్యోగుల బకాయిలు నిలిపేయాలని ప్రభుత్వం యత్నిస్తోందని.. అయితే, ఈ నిర్ణయాన్ని మంత్రివర్గంలోని పలువురు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. దీంతో మంత్రిమండలి రెండుగా చీలిపోయింద న్నారు. 'మంత్రివర్గంలో తనను వ్యతిరేకించే మంత్రులే ఎక్కువ ఉన్నారని భావిస్తున్న సీఎం రేవంత్.. తన పక్షానికి మంత్రి పదవులిచ్చే అవకాశం లేకపోవడంతో కావాలనే విస్తరణను అడ్డుకుంటున్నారు. విస్తరణ జరిగితే తన వద్ద ఉన్న కీలక శాఖలపై పట్టు కోల్పోవచ్చున్న భయంతోనే అందుకు అంగీకరించడం లేదు. బీసీలకు పనికిరాని శాఖలు ఇచ్చారు' అని ఆరోపణలు గుప్పించారు. సీఎం కొన్ని శాఖల్లో జోక్యం చేసుకోవడం.. సీనియర్ మంత్రులకు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం వంటి అంశాలపై అసంతృప్తి వ్యక్తమవుతోందని.. ముఖ్యంగా భూముల వ్యవహారంలో సీఎంకు, రెవెన్యూ మంత్రికి మధ్య గ్యాప్ పెరిగిందని చెప్పారు.

# మారోజు వీరన్న స్ఫూర్తితో బహుజన రాజ్యాన్ని సాధిద్దాం

## వీరన్న వర్ధంతిలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్



ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశంలో స్వాతంత్రం సిద్ధించి 75 ఏండ్లు గడిచినా మెజార్టీ ప్రజలు దోపిడీకి గురవుతూనే ఉన్నారని, సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా సాధించాలంటే బహుజన రాజ్యములోనే సాధ్యమని కామ్రేడ్ మారోజు వీరన్న స్ఫూర్తితో దళిత బహుజనులు ఐక్యతగా రాజకీయ చైతన్యం చెంది బహుజన రాజ్యాధికారాన్ని చేపట్టాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో శుక్రవారం జరిగిన మారోజు వీరన్న 26 వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని వీరన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. కుల వర్గ నిర్మూలన జమిలి పోరాట యోధుడు, ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు కామ్రేడ్ మారోజు వీరన్న స్ఫూర్తి నేటి బహుజన ఉద్యమాలకు చాలా అవసరమని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్, ఎంసిపిఐయు హనుమకొండ జిల్లా కార్యదర్శి హంసరెడ్డి, బి.సి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధానకార్యదర్శి నేదునూరి రాజమౌళి, బి.సి మేధావుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొంగ వీరాస్వామి మాట్లాడుతూ ఉదార స్వభావ రాజకీయాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి ఉగ్రవాద రాజకీయాలను చేస్తుందని, మెజార్టీ ప్రజలైన బహుజన సమాజాన్ని విడదీసి ఆదివాసులు, దళితులపై దాడులు చేస్తూ, చంపుతూ హింసా రాజకీయాలకు తెగబడిందని అన్నారు ఈ కార్యక్రమంలో హనుమకొండ జాక్ చైర్మన్ తాడిశెట్టి క్రాంతి కుమార్, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు నున్న అప్పారావు, టిజెఎస్ జిల్లా అధ్యక్షులు చిల్ల రాజేంద్రప్రసాద్, ఎ ఐ ఎఫ్ డి వై రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, ఎంసిపిఐ నాయకులు చీపురు ఓదయ్య, ఐతం నగేష్, న్యాయవాది అనిల్, వివిధ సంఘాల నాయకులు రాసమల్ల లక్ష్మణ్, పెండెల సంపత్, జంగిలి శ్రీనివాస్, పెండ్లి అశోక్ బాబు, పి వెంకటాచారి, ఎన్ రవికుమార్, రాచమల్ల శ్రీనివాస్, బానోత్ సునీల్ నాయక్, నారాయణగిరి రాజు, బిరుదురాజు శ్రీధర్ రాజు, ఫరీద తదితరులు పాల్గొన్నారు.

## మే 26, 27 తేదీలలో హసన్ పర్తిలో జరుగు హనుమకొండ జిల్లా

# సిపిఐ మహాసభలను విజయవంతం చెయ్యాలి

## నేదునూరి రాజమౌళి సిపిఐ సీనియర్ నాయకుల - అంబేద్కర్ సర్కిల్ హనుమకొండ

**తొలి సమయం వరంగల్ 16:**
ప్రజా సమస్యల పరిష్కారం కొరకు జాతీయ ప్రజాతంత్ర విప్లవోద్యమం లో భాగంగా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ పరంగా గ్రామస్థాయి నుంచి నిర్మించి దోపిడి పీడన అసమానతల్ని కొనసాగిస్తున్న పాలకవర్గాలని ఎదిరించి ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజా ఉద్యమం నిర్మిస్తామని నేదునూరి రాజమౌళి సిపిఐ సీనియర్ నాయకులు తెలిపారు శుక్రవారం రోజున హనుమకొండ అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఐ హనుమకొండ జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగిన ది.అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలను ఇస్తానని ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో పదిహేను లక్షలు జమ చేస్తానని రైతాంగం యొక్క ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని ధ్వజమెత్తారు పార్లమెంటరీ నియోజకవర్గాలను డీలిమిటేషన్ ద్వారా పెంచుతామని అంటున్నారు కానీ దక్షిణాది రాష్ట్రాలకు ప్రజా ప్రాతినిథ్యం రీత్యా అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు రైతు ఉద్యమం ఢిల్లీని ముట్టడిస్తే రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నారు కానీ రద్దు చేయలేదన్నారు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు తీసుకొచ్చి సంఘటిత అసంఘటిత కార్మిక రంగానికి తీరని ద్రోహం చేసే కోడ్ లను వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా



సంఘాల నాయకులు ప్రొఫెసర్ కొంగ వీరస్వామి, సాయిని నరేందర్, నాయకులు సోమ రామ్మూర్తి, చాపర్తి కుమారస్వామి, గాడ్గే, నలిగంటి చంద్రమౌళి, భూక్య సునీల్, కోనూరు రంజిత్ గౌడ్,పోతరాజు లక్ష్మీనారాయణ, పెండ్లి అశోక్ బాబు, ఫరీదా, తదితరులు పాల్గొన్నారు

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## పార్టీలో కష్టపడ్డ వారందరికీ తగిన ప్రాధాన్యత కల్పిస్తాం - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

**తొలి సమయం తొర్రూరు మే 16**
నేడు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణ సన్నాహక సమావేశం జరగగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా.. గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి వరంగల్ డిసిసి అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ జిల్లా పరిశీలకులు మేడి రవిచంద్ర సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు.. రాబోయే స్థానిక సంస్థల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా మరియు కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించడం జరిగింది.. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి అపూర్వమైన చరిత్ర ఉంది అని, పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తల, గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటామని, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు, పార్టీ గెలుపులో భాగస్వామ్యం అయినా ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలుగా కాపాడుకుంటామని తెలిపారు, స్థానికంగా పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, క్రియాశీల కార్యకర్తల చేర్పుట, బూత్ స్థాయి కమిటీల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని నేతలు సూచించారు, నియోజకవర్గంలో రాబోయే కాంగ్రెస్ పార్టీ కమిట్మెంట్ తో పనిచేసే నాయకత్వాన్ని ప్రోత్సహించండి అనీ,రాబోయే స్థానిక సంస్థలో గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ కలిసికట్టుగా పని చేయాలని, ఎల్లప్పుడూ ప్రజలలో ఉంటూ, సర్వే ఆధారంగా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను నియమిస్తామని అన్నారు. బ్లాక్ మండల, వార్డు, గ్రామ, అధ్యక్షుడు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు, పార్టీలో సమైక్యత, కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. కార్యకర్తలు పార్టీకి వెన్నెముకగా నిలవాలనే ఆకాంక్షతో, భవిష్యత్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.. ఈ కార్య కమంలో.. బ్లాక్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు ,మండల పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయ కులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..





# దైవభక్తితో గుడికి సామగ్రి అందచేత




**బచ్చన్నపేట మే 16 తొలి సమయం న్యూస్**
జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కేసిరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఇమ్మడి జితేందర్ రెడ్డి మన ఊరు మన గుడి అంటూ,దైవ భక్తి చాటుకోవడం జరిగింది.గుడి లో జరిగే అన్నదాన కార్యక్రమం కోసం టెంట్ హౌస్ సామాగ్రి ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప మాల భక్తులు ఇమ్మడి జితేందర్ రెడ్డి కి ఆ ఆంజనేయస్వామి కృపా కటాక్షం ఎప్పటికీ ఉంటుందని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కపర్తి హరిప్రసాద్, చల్ల అనిల్, మరియు ఆలయ కమిటీ సభ్యులు,యాసరేని శ్రీనివాస్,నీల బాపిరాజు, దామెర నాగరాజు, బల్నే శంకరయ్య, కందరపు రాజమౌళి,నర్రా అంజిరెడ్డి,జక్కుల నవీన్, వద్దుల అంబాదాసు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబనికి 10,000/- ఆర్థిక సహాయం



**తొలి సమయం రాయపర్తి మే 16**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం అంబేద్కర్ కాలనీ కి చెందిన..... ఐత కుమారుడు ఐత సిద్దు కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హన్మకొండ శ్రీనివాస పినకిల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సందర్భంగా, వారి కుటుంబ సభ్యుల వినతి మేరకు తక్షణమే స్పందించి ' ఫౌండేషన్' ఆధ్వర్యంలో 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన. ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు అందించిన %హా==% ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు ఐత రాజు తదితరులు పాల్గొన్నారు...

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్




**తొలి సమయం దంతాలపల్లి మే16**
దంతాలపల్లి మండల కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో చిలుముల శ్రీనివాస్ కుమార్తె వివాహ వేడుకకు డోర్నకల్ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ముఖ్యఅతిథిగా హాజరైనాడు. సౌమ్య మణికుమార్ లను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము. ఏఎంసి వైస్ చైర్మన్ దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్, హరికృష్ణ, సంపేట సురేష్, నెమ్మది యాకన్న, బాలాజీ, కడుదుల మధుకర్, దుండి వెంకటేశ్వర్లు, వీరన్న, రవి, సంపత్, సందీప్, అజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ వివాహానికి కానుక అందజేసిన శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట మే 16 తొలి సమయం న్యూస్**
జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన పట్నం శెట్టి కుమారస్వామి రేణుక కూతురు భార్గవి సోమరాజు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ .ఆర్థిక సాయం అందించినందుకు గాను శివకుమార్ గౌడ్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా కొప్పరపు సిద్ధారెడ్డి, ఉమ్మంతల మల్లారెడ్డి, తేలు శ్రీనివాస్, దశరథ , ఏంటే ప్రభాకర్ ,పట్నం శెట్టి భద్రయ్య, ఏనుగుల రమేష్, పట్నం శెట్టి సిద్దిరాజ ,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న ఛలో బొగ్గుట్ట (ఇల్లందు) ఆదివాసీ మహా గర్జన సభను జయ ప్రదం చేయండి

## తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తెలంగాణ ఆధార్ సొసైటీ ఏ ఈ డబ్ల్యూ సి ఏ, ఆదివాసి మహిళా శక్తి, ఏ ఎస్ ఎఫ్




**తొలి సమయం ఇల్లందు మే 16:**
ఈనెల 18వ తారీకు సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ (బొగ్గుట్ట) ఇల్లందులో జరుగనున్న ఆదివాసి మహా గర్జన సభకు ఆదివాసీలు అశేషంగా తరలివచ్చి సభను జయ ప్రదం చెయ్యాలని తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ, ఆధార్ సొసైటీ, ఆదివాసీ మహిళా శక్తి,ఎ ఈ డబ్ల్యూ సి ఎ , ఏ ఎస్ ఎఫ్ ప్రెస్ నోట్ లో పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కులు, సమస్యలు గురించి మాట్లాడారు. ముఖ్యంగా 2017 నుండి చట్టబద్ధత లేని కులాలను %యా% జాబితా నుండి తొలగించాలని, ఆంధ్రప్రదేశ్లో లాగ జి ఓ 3 పునరుద్ధరణకు ఆదివాసీ ఎమ్మెల్యేలు, ఆదివాసీ ఆడబిడ్డ పంచాయితీరాజ్ శాఖా మంత్రి సీతక్క మరియు అన్ని పార్టీల ఆదివాసీ రాజకీయ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడాలని, ఏజెన్సీ లోని 29 డిపార్ట్మెంట్లలో 100% ఉద్యోగాలు స్థానిక ఆదివాసీ నిరుద్యోగుల కోసం నియామక ప్రక్రియ చేపట్టాలి అని డిమాండ్ చేస్తూ ఈ సభను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. వీటితో పాటు భారత రాజ్యాంగం లోని 5వ షెడ్యూల్ చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని , ఆదివాసీ తెగల అస్తిత్వం , అభివృద్ధి కోసం రాజ్యాంగ హక్కుల గురించి ఆదివాసి మహాగర్జన సభలో జాతికి సంబంధించిన అన్ని సంఘాల నాయకులు మాట్లాడనున్నారని తెలియజేశారు. జాతి ప్రయోజనాల కోసం ఏర్పాటు చేస్తున్న ఈ బహిరంగ సభ , సాంస్కృతిక ర్యాలీ కోసం ఆదివాసీ తెగల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, వారి గ్రామాల్లోని ఉద్యోగస్తులు, రాజకీయ నాయకుల ఆర్థిక సహకారంతో వాహనాలు సమకూర్చుకుని వచ్చే ఆదివారం 18 మే నాడు "ఛలో ఇల్లందు" కు వేలాదిగా తరలి రావాలని ఆధార్ సొసైటీ పెద్దలు శ్రీ మెట్ల పాపయ్య గారు, తుడుందెబ్బ నాయకులు కల్తి సత్యనారాయణ, గొగ్గెల రామస్వామి, aewcaనాయకులు బుగ్గా రామనాధం, జోగ రామబ్రహ్మం పత్రికాముఖంగా తెలియచేసారు.

# సైలని బాబా ఉరుస్ ఉత్సవాలు

**దర్గా పీఠాధిపతి హజ్రత్ అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో సైలని నగర్ దామేరాలో ఉరుస్ మరియు గంధం ఉత్సవాలు**



**తొలి సమయం వరంగల్ మే 16**

వరంగల్ హజ్రత్ అబ్దుల్ హమీద్ అల్ సైలని బాబా ఆధ్వర్యంలో ఉరుస్ ఉత్సవాలు ఈనెల 21వ తేదీ నుండి 23వ తేది వరకు ఉగ్లపూర్ సైలానీ నగర్‌లో ఉరుస్ ఉత్సవాలు జరుగుతాయని దర్గా పీఠాధిపతిహజ్రత్ అబ్దుల్ హామీద్ తెలిపారు సీనియర్ పోలీసు అధికారులు, మున్సిపాలిటీ అధికారులు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ భక్తులు మరియు దర్గా వాసులు పాల్గొన్నారు.సైలానీ బాబా అని కూడా పిలువబడే హజ్రత్ అబ్దుల్ హమీద్ మీడియాతో మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం లాగే, ఈ సంవత్సరం కూడా ఉరుసు ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుంది అని తెలిపారు.ఈ సంవత్సరం కూడా అదే విధంగా శాంతియుతంగా గంధం మరియు ఉరుసు ఉత్సవాలు జరుగుతాయని తెలియజేశారు.అయినా ప్రెస్ మీట్ కి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.అల్లా అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి సైలని బాబా దర్గా పీఠాధిపతి హజ్రత్ అబ్దుల్ హమీద్అల్లా అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలనిహజ్రత్ అబ్దుల్ హమీద్ అన్నారు.వరంగల్ జిల్లా ఉగ్లపూర్ గ్రామం లోని సైలానీ నగర్‌లోని దర్గా పీఠాధిపతి హజ్రత్ అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో సైలని బాబా దర్గాలో ఉరుసు ఉత్సవాలు పురస్కరించుకుని ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ డిపార్ట్మెంట్ కరెంట్ డిపార్ట్మెంట్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మున్సిపాలిటీ మరియు ఇతర డిపార్ట్మెంట్లు ఏర్పాట్ల గురించి వివరించారు.దర్గా పీఠాధిపతి హజ్రత్ అబ్దుల్ హమీద్ పవిత్ర ఉరుస్ ఉత్సవాల్లో హిందువులు ముస్లిం క్రైస్తవులు సోదర,సోదరిమణులు పాల్గొంటారు అందరూ ఆ సైలని బాబా ఆశీస్సులు పొందుతారని ప్రేమకు మానవత విలువలకు గుర్తింపుగా ఈ దర్గా అని భావించి ప్రతి ముస్లీమ్ లు అన్ని కులాల వాళ్లు భక్తి శ్రద్ధలతో మంచి మనసుతో శాంతియుతమైన సుఖజీవితం ఇవ్వమని అల్లాను వేడుకుంటారని తెలిపారు. అల్లా ఆశీస్సులతో అందరూ మంచిగా ఓపికగా ఆరోగ్యంగా బ్రతకాలని కోరుకుంటారు. ప్రతీ ఒక్కరూ.. ఎంత వీలైతే అంత సమయం ఖురాన్ తో గడపాలని, దాన ధర్మాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మనిషి తన జీవితంలో చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం పొంది.. అల్లాహ్ చూపిన మార్గానికి దగ్గరయ్యేందుకు అల్లా యొక్క దగ్గరి ప్రేమ కలిగి ఉన్న సోదరులతో మనం కూడా ఉంటే మనకు ఆశీస్సులు కలుగుతాయని తెలిపారు.అందుకే ప్రతి ఒక్కరూ సత్కార్యాలతో సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.మనిషి ఎప్పటికీ అల్లాహ్ పై విశ్వాసం కోల్పోవద్దని, ఆయనను ప్రసన్నం చేసుకోవడం ద్వారా ఏది అడిగితే అది పొందవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉరుసు ఉత్సవాలలో రావాలని అందరూ మంచి జీవితం కొనసాగించాలని ఆయన సూచించారు. అందరూ భక్తి శ్రద్ధలతో వస్తారని తెలిపారు.ప్రతి ఒక్కరూ దేవుని యొక్క సోదరులా ప్రాధాన్యత ను గుర్తించి మసులుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పోలీస్ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేను నిన్న వరంగల్లో చేసిన వ్యాఖ్యల మీద కొంతమంది పనిగట్టుకొని తప్పుడు ప్రచారం

**తొలి సమయం వరంగల్ మే 16**

అయితే, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ పని చేయడానికి అయినా అప్పటి మంత్రులు పైసలు తీసుకునేవారని నేను మాట్లాడినా.అవి అక్షర సత్యం కూడా. ఆ మాటలకి నేను ఇప్పటికీ కట్టుబడి ఉన్నా. బీఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రుల పనితీరును.. . వారు ప్రతి ఫైలుకు డబ్బులు తీసుకునే వారని నేను ఆ వ్యాఖ్యలు చేసిన... అది నిజమో కాదో వాళ్ళకి తెలుసు. అయితే కొంతమంది నా వ్యాఖ్యలను తప్పుగా వక్రీకరించడం సహేతుకం కాదు.మా ప్రభుత్వం అద్భుతంగా పరిపాలన చేస్తుంటే ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు తమ పెయిడ్ సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేసే కుట్ర చేస్తున్నారు.అందులో భాగంగానే ఆ వీడియోలో నా వ్యాఖ్యల్ని ముందు వెనక కొంత తీసేసి, మిగతా కొంత పార్ట్ ను కావాలనే హైలైట్ చేయడం వెనుక ఉన్న కుట్ర ఇదే. నేను అన్నది కేవలం గత ప్రభుత్వంలో మంత్రులు పైసలు తీసుకొని పనిచేసేవారినీ మాత్రమే.కానీ నా వ్యాఖ్యలను పెయిడ్ సోషల్ మీడియా వాళ్ళు ఎడిటింగ్ చేసిన మార్ఫింగ్ వీడియో చేసి రెండు రోజులుగా సోషల్ మీడియాలో సర్కులేట్ చేస్తున్నారు .ఈ వీడియోను ఇలా సర్కులేట్ చేసి మా కేబినెట్ సభ్యుల మధ్య గొడవ పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరికాదు. మీ ఆశలు నెరవేరవు అసలే.మా కాంగ్రెస్ ప్రభుత్వంలో



మంత్రుల ఐతా అద్భుతంగా పనిచేస్తున్నారు. మా ప్రభుత్వానికి పనిచేసుడు తెలుసు. పరిపాలన చేయడం మాకు తెలుసు.మీ బీ ఆర్ ఎస్ వాళ్ళకి సోషల్ మీడియాలో దొంగ ప్రచారం, తప్పుడు ప్రచారం ఎలా చేయడమో మాత్రమే తెలుసు .ఇటువంటి దుష్ప్రచారాలు ఇంకొకసారి చేస్తే ఎంత మాత్రం సహించేదిలేదు. ఇలా చేసే ఏ ఒక్కరిని వదిలి పెట్టేది లేదు.అసలు మీ బీఆర్ఎస్ నేతల నిర్వాకం వల్లనే కదా మంత్రులకు డబ్బులు ఇస్తే తప్ప ఫైళ్లు క్లియర్ కావు అనే భావన ప్రజల్లో బలంగా నాటుకుపోయింది.కానీ మా కాంగ్రెస్ మంత్రులు అలా కాదు.మీ బీఆర్ఎస్ హయాంలో పైసలిస్తేనే పనులు జరిగేవి. ఈ విషయం మీ హయంలో పని చేసిన మంత్రి నాయిని నరసింహారెడ్డి గారు... కేసీఆర్ మానస పుత్రిక ఆయన మిషన్ కాకతీయలో ఉన్న కమిషన్ బాగోతాన్ని కమిషన్ కాకతీయ అని సంబోధించి మీ అవినీతిని బయట పెట్టలేదా ?ఇక దళిత బంధులో ప్రతి ఎమ్మెల్యే 30% కమిషన్ తీసుకుంటారని అప్పటి సీఎం కేసీఆర్ గారే మీ ఎమ్మెల్యేల గురించి చెప్పలేదా?ఊర్ల మీద పడి ప్రజల రక్తాన్ని పిలిచారు కాబట్టే ప్రజలు మీకు ఎన్నికల్లో బుద్ధి చెప్పారు.అయినా మీ బుద్ధి మారలేదు. ప్రతి అంశానికి వక్రభాష్యాలు చెబుతూ మీ వంకర బుద్ధిని బయట పెట్టుకుంటున్నారు.పద్ధతి మార్చుకోకపోతే అవినీతికి, అబద్ధాలకు పుట్టిన విష పురుగు బీఆర్ఎస్ ను ప్రజలే నామరూపాలు లేకుండా నలిపేస్తారు.

## మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా లేకపోతే
## మేమే సృష్టిస్తామంటున్న వరంగల్ బల్దియా సిబ్బంది

**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో పట్టింపులేని పాలకుల నిర్లక్ష్యంతో తీవ్రంగా నష్టపోతున్న నగర ప్రజలు**





**తొలి సమయం వరంగల్ మే 16**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి డివిజన్లో విలీన గ్రామాల్లో సైతం సేవకులు ఉద్యోగులు కొంతమంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.వేసవి సందర్భంగా రాష్ట్రం ప్రభుత్వం అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి ప్రజలకు అందించాల్సిన సేవలు వేసవి దృష్ట్యా మంచినీటి ఎద్దడి లేకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఇన్చార్జ్ మంత్రి, జిల్లా మంత్రి స్థానిక శాసన సభ్యురాలు, జిల్లా కలెక్టర్, కమిషనర్, నగర మేయర్, ఉన్నతాధికారులు కలిసి అనేక రివ్యూ మీటింగ్లు పెడుతున్నారు. కానీ క్షేత్రస్థాయి సిబ్బంది మాత్రం సేవలు అందించడంలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించి తమకు ఇష్టం వచ్చిన విధంగా ప్రజలతో వ్యవహరిస్తున్నారు. వేసవి సందర్భంగా మంచినీరు అరగంటసేపే వస్తుంది అక్కడక్కడ లీకులు ఉంటున్నాయి.ఆ లీకులు సరిచేసే పేరుమీద క్షేత్రస్థాయి సిబ్బంది లైన్మెన్ మరమ్మతు చేసేవారు ఇతర సిబ్బంది తామేమి చేస్తున్నాము తెలియక అవగాహన లేక పని రాక తాత్కాలిక సిబ్బంది చేత పనులు చేయిస్తూ లీకైన పైప్ లైన్ మరమ్మత్తు చేయకుండా మంచిగా వస్తున్న పైప్ లైన్లు పాడు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో అవగాహన లేకపోవడం ఉన్నా కూడా మమ్మల్ని ఎవరు అంటారు మాకు ఎదురు ఎవరు అనే విధంగా వ్యవహరిస్తూ హిస్టారీతిన జనాలని ఇబ్బంది పెడుతున్నారు. ఈ విషయమై స్థానిక కార్పొరేటర్ పై అధికారులు మేయర్ కమిషనర్ కు ఫిర్యాదులు చేసినప్పటికీ వారికి తమకి ఇష్టం వచ్చిన సమాధానం చెబుతూ తామేమి చేసిన చెల్లుతుందని పనిచేసే వారే లేరని తమకే అన్ని తెలుసునని పాలకులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి సేవలో జవాబుదారితనం ఉండేటట్లు చూసి తాము చేస్తున్న సేవలు సక్రమంగా చేస్తున్నామా లేదా అనే విషయం ఉన్నతాధికారులకు క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన లేకపోవడంతో మంచినీటికి దోమల భారీ నుండి వీధి దీపాల నుండి ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు. క్షేత్రస్థాయి సిబ్బంది చేస్తున్న పొరపాట్లు సరిదిద్దుకునేలా ఉన్నతాధికారులు ప్రజాసేవకులు కృషి చేయాలి. క్షేత్రస్థాయి సిబ్బంది ఈ విషయాలపై ఎందుకిలా చేస్తున్నారని అడిగితే తాము ఇలాగే చేస్తామని తాము చేయకపోతే ఇంకెవరు ఇక్కడ పని చేయలేరని జవాబు ఇస్తూ ఎవరికి చెప్పినా మేము తప్ప ఇక్కడ ఎవరు పనిచేయలేరని తెగేసి చెబుతూ మీకు అవసరమైతే డబ్బులు ఇచ్చి పని చేయించుకోవాలని ప్రజలకు తెగేసి చెబుతున్నారు. బల్దియా సేవలు దేవుడెరుగు కానీ ఉన్న కాస్త సేవలను ఊడబీకి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం మానుకోవాలని లేకపోతే ప్రజలు తిరుగుబాటు చేయడం తప్పదని నష్టపోయిన బాధితులు తమ బాధ వెల్లబుచ్చుతున్నారు.

## మైనార్టీ గురుకుల అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ మే 16**

వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి డాక్టర్ సత్య శారద బుధవారం కలెక్టరేట్ లో మైనార్టీ గురుకుల పాఠశాలల అడ్మిషన్ల ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. వరంగల్ జిల్లాలో మొత్తం మూడు బాలుర గురుకుల పాఠశాలలు, రెండు బాలికల గురుకుల పాఠశాలలు ఉన్నాయని పేర్కొన్నారు. మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎం డబ్ల్యూ ఓ రమేశ్ తనుగుల, ఆర్ఎల్సీ శ్రీనివాస్ తనుగుల, గురుకుల ప్రిన్సిపాళ్లు శ్రీపాల, బిక్షపతి, రాజు,కృష్ణకుమారి నీలిమ పాల్గొన్నారు.

## రేపటి ఆదివాసీ మహాగర్జన సభను జయప్రదం చేయండి

**పోస్టర్ ఆవిష్కరణ చేసిన తుడుందెబ్బ నాయకులు**



**తొలిసమయం, కొత్తగూడెం మే 16**

రేపు ఇల్లందు సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ లో జరుగనున్న ఆదివాసి మహాగర్జన సభకు ఆదివాసీలు భారీగా తరలివచ్చి సభను జయప్రదం చెయ్యాలని తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు కొడెం వెంకటేశ్వర్లు, ఏఈడబ్ల్యూసీఏ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బుగ్గ రామనాథం, భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఈసాల కృష్ణయ్య, తుడుందెబ్బ ప్రధాన కార్యదర్శి మోకాళ్ళ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో మహాగర్జన పోస్టర్ ఆవిష్కరణ చేసిన అనంతరం వారు మాట్లాడుతు ఆదివాసీ హక్కులు, సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ఎస్టీ జాబితా నుండి లంబాడిలను తొలగించాలనే ప్రధాన డిమాండ్ తో తమతో కలిసొచ్చే సంఘాలతో కలిసి ఇల్లందులో ఆదివాసీ మహాగర్జన ఏర్పాటు చేసినట్టు తెలిపారు. లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈ సభను నిర్వహిస్తున్నామని ఆదివాసీ తెగల అస్తిత్వం , అభివృద్ధి కోసం రాజ్యాంగ హక్కుల గురించి ఆదివాసి మహాగర్జన సభలో జాతికి సంబంధించిన అన్ని సంఘాల నాయకులు మాట్లాడనున్నారని తెలియజేశారు. రేపటి ఇల్లందు మహగర్జన సభకు ఆదివాసీ గూడేలా నుండి వేలాదిగా తరలిరావాలని కోరారు.

## దేశ పరిస్థితుల నేపథ్యంలో 20న జరుగ వలసిన సార్వత్రిక సమ్మె జూలై 9కి వాయిదా: సీఐటీయు




**తొలిసమయం, ఇల్లందు.మే, 16.**

మే 20 న జరగవలసిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను దేశ పరిస్థితుల నేపథ్యంలో జూలై 9కి వాయిదా వేసినట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి తెలిపారు.దేశ వ్యాప్తంగా ఉన్న జాతీయ కార్మిక సంఘాలు ఫెడరేషన్లు అసోసియేషన్ లు డిల్లీలో సమావేశమై పెహెల్గవ్ ఉగ్ర దాడి భారత్ పాక్ యుద్ధ వాతావరణం ఏర్పడి దేశం మొత్తం లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా దేశ వ్యాప్తంగా జరగవలసిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జూలై 9కి వాయిదా వేసినట్లు ఆ అంశాన్ని తేలడానికి అన్ని కార్మిక రంగాల సమావేశాలు ఏర్పాటుచేసి సమ్మె వాయిదా అంశాలు వివరిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మే 20 న ర్యాలీలు,సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. సమ్మె ప్రచారం లో తిరిగిన కార్యకర్తలకు,సభ్యులకు,సహకరించిన, కారులకు, యజమానులకు, కార్మికులకు, మద్దతును ఇచ్చిన రైతు వ్యవసాయ కూలీలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఆర్టీసీ ఇల్లందు డిపో కమిటీ సమావేశం డిపో అధ్యక్షులు ఐ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి జే ఉపేంద్ర చారి అంజన్న, నాగరాజు తాళ్లూరి కృష్ణ , ఏ ఉమాదేవి, పీ లక్ష్మణ్ రావు, కే కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాలధారణ స్వాముల ఆధ్వర్యంలో మహా అన్నదానము



**ఎల్కతుర్తి, మే 16 తొలి సమయం**
ఎల్కతుర్తి మండలము వీరనారాయణపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో హనుమాన్ మాలధారణ స్వాముల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వాములు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో అన్నదానం, తీర్థ ప్రసాదం స్వీకరించారు.

## అంతర్జాతీయ అవార్డు అందుకున్న సీవీ ఆనంద్




దుబాయ్ వేదికగా జరిగిన వరల్డ్ పోలీస్ సమ్మిట్లో హైదరాబాద్ పోలీసులు అంతర్జాతీయ పురస్కారం అందుకున్నారు. డ్రగ్స్ నిర్మూలనలో చేసిన కృషికి నార్కోటిక్ వింగ్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచారు. ఈ క్రమంలో దుబాయిలో జరిగిన వేడుకలో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ 'ఎక్సెలెన్స్ ఇన్ యాంటీ నార్కోటిక్స్ అవార్డు'ను అందుకున్నారు. అధికారులు, సిబ్బంది నిరంతర ప్రయత్నాల వల్లే ఈ గౌరవం దక్కిందని ఆయన ట్వీట్ చేశారు.

## మే 20న దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపు



రవాణా రంగంపై కేంద్రప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ మే 20న దేశవ్యాప్తంగా బంద్కు ట్రాన్స్ పోర్ట్ యూనియన్లు పిలుపునిచ్చాయి. మోటారు వాహన చట్టంలో చేసిన మార్పులతో స్వయం ఉపాధి అవకాశాలు నశిస్తున్నాయని, రవాణా రంగాన్ని కార్పొరేట్ల చేతుల్లోకి అప్పగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందనీ ఆరోపిం చారు. ఈ నేపథ్యంలో బంద్ ను సమర్థవంతంగా నిర్వహించి,రవాణా కార్మికుల హక్కులను రక్షించాల్సిన అవసరముందని ప్రజలను కోరాయి.

## తిరుమలలో భారీ మోసం



తిరుమలలో ఓ భారీ మోసం జరిగింది. శ్రీవారి దర్శన టిక్కెట్లు ఇస్తానని బెంగళూరుకు చెందిన ట్రావెల్ ఏజెంట్ భక్తులను బురిడీ కొట్టించాడు. 36 మంది భక్తుల దగ్గర నుంచి రూ. 1.26 లక్షలు వసూలు చేసి.. నకిలీ టిక్కెట్లు ఇచ్చాడు. నకిలి టిక్కెట్లతో క్యూలైన్లలోకి వెళ్లిన భక్తులకు ఆలయ సిబ్బంది చెక్ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. తాము మోసపోయామని భావించిన భక్తులు సదరు ఏజెంట్పై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## పేటలో జాతీయ డెంగ్యూ దినోత్సవం

**అశ్వారావుపేట :** వినాయకపురం ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రామ్‌దాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో జాతీయ డెంగీ దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతీ ఏటా అనేక మంది ప్రజలు డెంగీ వ్యాధి బారిన పడి చాలా రకాల ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు. అందువల్ల ముందస్తుగా డెంగీపై ప్రజలకు అవగాహన కొరకు ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ప్రతీ ఇంట్లో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు.

# పోడు రైతులపై ఫారెస్ట్ అధికారుల దాడులు, దౌర్జన్యాలను ఆపాలి

### రేవంత్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలి

### ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎసుయు)




**తొలిసమయం, ఇల్లందు.మే, 16.**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎసు యు గ్రామాలకు తరలండి కార్యక్రమం మర్రిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కోటన్న నగర్, రామకృష్ణాపురం, ఏడుపులగూడెం, రాళ్ల గుంపు ఎల్లాపురం గ్రామాల్లో విజయవంతంగా జరిగింది. హైదరాబాద్, వికారాబాద్, ఖమ్మం నుండి వచ్చిన విద్యార్థుల బృందం గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ప్రజలతో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎసుయు జాతీయ నాయకులు పి. మహేష్ మాట్లాడుతూలి ఇల్లందు ఏజెన్సీలో ప్రధానంగా పేద ఆదివాసి గిరిజన రైతాంగం పోడు భూమిపై ఆధారపడి జీవిస్తున్నారని సంవత్సరాల తరబడి భూమిని సాగు చేసుకుంటున్నా నేటికీ ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వడంలో విఫలమయ్యాయి అన్నారు. ప్రతిరోజు పోడు రైతులపై ఫారెస్ట్ అధికారుల దాడులు, దౌర్జన్యాలు నిత్య కృత్యం అయినాయని అన్నారు. పోడు సాగుదారులందరికీ వెంటనే పట్టాలు ఇవ్వాలని అన్నారు. పోడుభూమికి రైతుబంధు, రైతు బీమా అమలు చేయాలన్నారు. పేద రైతులందరికీ ఉచితంగా ఎరువులు, నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలన్నారు.

అదేవిధంగా ప్రతి గ్రామంలో హాస్పిటల్స్ కట్టించి విష జ్వరాలు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివాసి గిరిజన ప్రజలు వారి ఆదాయంలో మెజారిటీగా విద్యా వైద్యం కోసం ఖర్చు చేస్తున్నారని దీంతో ప్రజల జీవితాల్లో మౌలికమైన మార్పు రావడంలేదని అన్నారు. అందుకే ఉచితంగా ప్రజలందరికీ విద్య వైద్యాన్ని అందించాలని అన్నారు. ఈ ప్రాంత యువకులు ఉద్యోగాలు లేక కూలి పనికి వెళు న్నారని ఏజెన్సీ ప్రాంత యువకులపై ప్రభుత్వాలు ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి ఉపాధిని కల్పించాలన్నారు. నిరుద్యోగ యువతకు ఇటువంటి నిబంధన లేకుండా రాజీవ్ యువ వికాసాన్ని ఇవ్వాలన్నారు. పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు. పిడిఎసయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మందా నవీన్, సహాయ కార్యదర్శులు మస్తాన్, కే శ్రీనివాస్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. విద్యార్థులు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కోట్ల రూపాయలు స్కాలర్షిప్ల పేద విద్యార్థులకు ఇవ్వకుండా 700 కోట్ల రూపాయలను అందాల పోటీల పేరుతో మంచినీళ్లు లాగా రేవంత్ రెడ్డి సర్కార్ ఖర్చు చేస్తుందన్నారు. విద్యను అందరికీ ఉచితంగా ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మతోన్మాద విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజలను మభ్యపెడుతుం దన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు ఖానాపురం రాజేష్, తీగల శ్యామ్, గౌతమ్, భరత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడిస్ ఈజిప్టై దోమ చిన్నదే కానీ దాని కాటు పెను ప్రమాదం

### డాక్టర్ మురళి కృష్ణ వైద్యాధికారి




**తొలిసమయం, ఎల్లందు.మే, 16.**
జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ మురళి క్రిష్ణ గారి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఈరోజు ఇల్లందు పరిధిలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నిల్వ ఉన్న మంచినీటిలో వృద్ధిచెంది పెరిగే ఈ ఏడిస్ దోమ డెంగ్యూ వైరస్ ఉన్న వ్యక్తులను కుట్టి ఆరోగ్యవంతులను కుట్టడం ద్వారా ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి త్వరగా వ్యాపిస్తుందని ఈ వ్యాధి లక్షణాలు అయిన తీవ్రమైన తలనొప్పి, అధిక జ్వరం, కండరాలు కీళ్ల నొప్పులు, కంటి వెనకాల నొప్పి, వాంతులు వికారం, నీరసం చర్మంపై దద్దుర్లు లాంటి లక్షణాలు కనిపిస్తాయని పై లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ నిర్ధారణ కొరకు చేసే ఎలిసా పరీక్ష చేయించుకోవాలని వ్యాధి నిర్ధారణ జరిగితే వెంటనే ఆలస్యం చేయకుండా చికిత్స తీసుకోవాలని వ్యాధి తీవ్రత అధికం అయితే శరీరంలో ప్లేట్ లెట్ల సంఖ్య పడిపోయి అంతర్గత రక్తస్రావం జరిగి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడవచ్చు అని తెలిపారు అన్నిటికంటే ముఖ్యంగా వ్యాధి వచ్చిన తర్వాత బాధపడే కంటే వ్యాధి రాకుండా ఉండడానికి అన్ని రకాల నివారణ చర్యలు ప్రజలు స్వచ్ఛందంగా తీసుకోవాలని కోరారు దోమ పెరగడానికి అవకాశం ఉన్న ఇంటి లోపల మరియు ఇంటి చుట్టూ ఉన్న నీటి నిల్వలు నిరంతరం తొలగించాలని ప్రతి శుక్రవారం మరియు మంగళవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామాలలో ఉన్న మురికి కాల్వల్లో చెత్తాచెదారం వేయడం ద్వారా నీటి నిల్వలు పెరిగి వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ వ్యాధిపై ఇంటిలో ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని పెరిగిన దోమలు కుట్టకుండా ఉండడానికి దోమ తెరలు వాడడం దోమ రసాయనాలను వాడడం కిటికీలకు తలుపులకు దోమ జాలీలను అమర్చుకోవడం నిండుగా బట్టలు ధరించడం చేయాలని అలాగే వైద్య సిబ్బందికి సహకరించి వారుఇచ్చే సూచనలు సలహాలు పాటించి వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళి క్రిష్ణ ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, హెల్త్ ఎడికేటర్ పరింగిని గారు, ఎస్ టి ఎస్ శంకర్, ఎల్ టి రాజేష్, ఏఎన్ఎం , అశాస్,ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# ఏసిపి మాతృమూర్తి దశదిన కార్యక్రమాల్లో పాల్గొన్న

# మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**తొలిసమయం, ఇల్లందు.మే, 16.**
మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ శుక్రవారం నాడు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కామేపల్లి మండలం రుక్కి తండా గ్రామానికి చెందిన బానోత్ రాజు నాయక్ - రాణి ల కూతురు సరిత - భోగేశ్వర రావు ( శివకుమార్ ) ల వివాహ కార్యక్రమానికి సంబంధించి జరిగిన ప్రధానం కార్యక్రమంలో పాల్గొని తదనంతరం పండితాపురం గ్రామానికి చెందిన ఏసిపి బానోత్ నందిరాం ( ప్రస్తుతం వరంగల్ జిల్లాలో ఏసీపీగా పనిచేయుచున్నారు ) గారి మాతృమూర్తి బానోతు చిట్యాలి (90) ఇటీవల వృద్ధాప్య అనారోగ్య కారణాలతో మరణించడం వలన ఈ రోజు జరిగిన దశదిన కార్యక్రమాల్లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఏసీపీతోపాటు వారి సోదరులైన బానోత్ శ్రీను బానోతు రాములు, బానోత్ లచ్చిరాం కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జున్, ధరావత్ పాండ్యా, బానోతు భీముడు, శీలం పుల్లయ్య పాటిబండ్ల ప్రసాదు భూక్యా నాగేంద్రబాబు, బానోతు వీరనాగులు బానోతు ముత్తయ్య, బానోతు శ్రీను, బానోతు వీరన్న దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, గుగులోత్ రవి, ఉబ్బని సత్యం, ధాన్య, నాగార్జున, లకావత్ రాములు, బిక్షం,లాకావుత్ నరేష్ లాకావత నెహ్రూ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఇల్లందు మండల ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు పుల్లూరు జ్యోతి పుట్టినరోజు వేడుకలు

**తొలిసమయం, ఇల్లందు.మే, 16.**
ఇల్లందు మండల ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు పుల్లూరు జ్యోతి పుట్టినరోజు సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సభ్యులు విజయలక్ష్మి, ప్రొద్దుటూరు మణి, కటకం అలేఖ్య, చిక్క త్రివేణి, ఎడమర్తి సత్యకుమారి మొదలగు వారు పాల్గొన్నారు.



TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101